# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 01 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 340 పేజీలు 08 వెల : 6/-




## రాంచందర్‌రావుకు పట్టం!

- నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నామినేషన్ దాఖలు
- ఒకే ఒక్క నామినేషన్ కావడంతో లాంఛనమైన ఎన్నిక
- నేడు అధికారికంగా ప్రకటించనున్న పార్టీ అధిష్టానం
- ఎవరూ నామినేషన్ దాఖలు చేయకుండా ఏకగ్రీవం చేసిన అధిష్టానం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై ఆ పార్టీ అధిష్టానం ఉత్కంఠకు తెరదించింది. ఆశావహులం దరిని పక్కన పెట్టి అనూహ్యంగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు పేరును ఖరారు చేసింది. పార్టీ అధిష్టానం రామచంద్రరావు పేరును ప్రతిపాదించి రాష్ట్ర శాఖకు తెలియజేసింది. దీంతో తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు పార్టీ అధిష్టానం సోమవారం నామినేషన్లు స్వీకరించింది. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అధ్యక్ష ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రామచంద్రరావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సాయంత్రం 5 గంటలతో నామినేషన్ దాఖలు చేసేందుకు గడువు ముగిసింది. అప్పటి వరకు రామచందర్ రావు ఒక్కరే అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయ్యింది. రామచందర్ రావును అధ్యక్షుడిగా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మంగళవారం ప్రకటిస్తారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర కమల దళానికి నాయకత్వం వహించే అధ్యక్ష ఎన్నిక రేసులో

మిగతా 8లో..

## భారీ విషాదం...

- రియాక్టర్ పేలి 19 మంది కార్మికులు మృతి
- పాశమైలారం సిగాచి కెమికల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం
- ఎగసిపడిన మంటలు కూలిన భవనాలు
- ఆచూకీ లేని మరో 40 మంది కార్మికులు
- ఘటనా సమయంలో విధుల్లో 110 మంది కార్మికులు
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి కెమికల్ పరిశ్రమలో సోమవారం ఉదయం 9.30 గంటల సమయంలో కెమికల్ రియాక్టర్ పేలింది. దానితో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాద ధాటికి కంపెనీ ఆవరణలోని మూడంతస్తుల భవనం కుప్పకూలి పోయింది. మరో భవనం బీటలు వారింది. ఈ ప్రమాదంలో 19 మంది కార్మికులు, సిబ్బంది మరణించారు. పదుల సంఖ్యలో క్షతగా త్రులయ్యారు. 40 మంది ఆచూకీ తెలియడంలేదు. వారంతా శిధిలాల కింద చిక్కుకొని ఉంటారని భావిస్తున్నారు. ప్రమాద సమయంలో సిగాచి కెమికల్ పరిశ్రమలో 110 మంది కార్మికులు పని చేస్తున్నారు. కెమికల్ తయారీ ప్రాసెస్‌లో భాగంగా కొందరు కార్మికులు రియాక్టర్ వద్ద పని చేస్తారు. ప్రమాదం జరగ్గానే అక్కడి కార్మికుల దేహాలు వంద మీటర్ల ఎత్తుకు ఎగిరిపడ్డాయి. పేలిన రియాక్టర్ కాల పరిమితి తీరినదిగా చెబుతున్నారు. మరోవైపు అనుభవంలేని అన్‌స్కిల్డ్ కార్మికుల్ని తక్కువ జీతాలతో పని చేయిస్తున్నారని తెలిసింది. ఈ విషయాన్ని అదే కంపెనీలో పనిచేస్తూ, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కార్మికులు చెప్పారు. కాలం చెల్లిన రియాక్టర్‌ను అన్‌స్కిల్డ్ కార్మికులు ఆపరేట్ చేయడం వల్లే ప్రమాదం సంభవించిందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. మృతుల్లో ఎక్కువ మంది వలస కార్మికులేనని ప్రాథమికంగా తెలిసింది. మృతుల వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఘటనా ప్రాంతం మరుభూమిని తలపిస్తుంది. పేలుళ్లలో తీవ్రంగా గాయపడిన 13 మంది కార్మికులను అంబులెన్స్‌ల ద్వారా మదీనగూడలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం గురించి తెలియగానే సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల్ని అప్రమత్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని ఆదేశించారు. సహాయ చర్యల్ని వేగవంతం చేయాలని చెప్పారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించనున్నారు. ప్రమాదం గురించి తెలియగానే వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘటనా స్థలానికి వెళ్లారు. బాధితుల్ని పరామర్శించారు. అధికారుల్ని అప్రమత్తం చేశారు. 30 ఫైర్ ఇంజిన్లతో ఆ ప్రాంతంలో మంటల్ని అదుపు చేస్తున్నారు. విపత్తు నిర్వహణ బృందాలు శిథిలాలను తొలగించే పనులు చేపట్టాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలంలో ఉండి సహాయ చర్యల్ని పర్యవేక్షిస్తున్నారు.

### 19 మంది మృతి, 37 మంది క్షతగాత్రులు

అగ్ని ప్రమాదంలో ఇప్పటి వరకు 19 మంది మృతి చెందినట్టుగా గుర్తించారు.

మిగతా 8లో..

## మీకో దండం..మీ పార్టీకో దండం..

- బీజేపీకి రాజాసింగ్ గుడ్‌బై
- నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మద్దతు తెలుపకుండా బెదిరింపులు
- పార్టీ ఎదగడం ఇష్టంలేని వాళ్లే బీజేపీలో ఎక్కువ
- అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'మీకో దండంమీ పార్టీకో దండం' అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి గుడ్‌బై చెప్పేశారు. కొంత కాలంగా ఆయన బీజేపీ రాష్ట్ర నేతలపై బాహాటంగానే విమర్శలు చేస్తున్న విషయం విదితమే. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా రామచందర్‌రావును నియమించాలని జాతీయ నాయకత్వం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్‌నే స్వయంగా రంగంలోకి దిగారు. సోమవారం స్వయంగా అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. దీంతో ఎప్పుడేం జరుగుతుందో అన్న ఉద్రిక్తత పార్టీ కార్యాలయంలో నెలకొంది. కేంద్ర మంత్రి, సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జి శోభా కరంద్లాజే నుంచి నామినేషన్ పత్రాలు తీసుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ఇన్‌చార్జి అభరుపాటిల్‌తో మాట్లాడారు. ఈ క్రమంలో ఆయనకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తాను నామినేషన్ వేయబోతున్నట్టు రాజాసింగ్ తేల్చిచెప్పారు. 'ఎవరైనా నామినేషన్ దాఖలు చేయొచ్చు. మీరూ దాఖలు చేయండి. ఎలాంటి అభ్యంతరం లేదు. నామినేషన్ దాఖలుకు పార్టీ నియమావళి ప్రకారం కనీసం పది మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సంతకాలు తప్పనిసరి. సంతకాలు పెట్టించి నామినేషన్ దాఖలు చేయండి' ' అని పాటిల్ స్పష్టం చేశారు. దీంతో రాజాసింగ్ తన అనుయాయులైన ముగ్గురు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులతో సంతకాలు పెట్టించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు అక్కడే ఉండటంతో పార్టీ కార్యాలయంలోని మిగతా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులెవ్వరూ రాజాసింగ్ వైపు రాలేదు. దీంతో రాజాసింగ్ పార్టీ కార్యాలయం బయటకు వెళ్లిపోయారు. 'పార్టీ తనకు నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఇవ్వడం లేదు. ఎవరైనా కౌన్సిల్ సభ్యులు సంతకం చేస్తే పదవులుండవని రాష్ట్ర నేతలు బెదిరించారు. అందుకే ఎవ్వరూ ముందుకు రాలేదు' అంటూ ఆరోపించారు. ఆ తర్వాత రాజాసింగ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని అందజేశారు.



పార్టీ ఎదగడం నేతలకు ఇష్టం లేదు : రాజాసింగ్

రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ.. తాను నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తే అడ్డుకున్నారనీ, తన నామినేషన్‌ను బలపరుస్తూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంతకాలు పెట్టకుండా బెదిరించారని ఆరోపించారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి లిఖితపూర్వకంగా లేఖ అందజేశానని తెలిపారు. తన ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారని చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడ్డాననీ, కానీ, పార్టీలో తనకు గౌరవం లేకుండా పోయిందని వాపోయారు. తన కుటుంబం, తానూ ఉగ్రవాదుల హిట్‌లిస్టులో ఉన్నా కూడా పార్టీ కోసం పనిచేశానని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఎదగడం కొందరు నేతలకు ఇష్టం లేదని విమర్శిం చారు. అలాంటి పార్టీలో ఎలా ఉండగలుగుతాను అని ప్రశ్నించారు. 'మీ పార్టీకో దండం..మీకో దండం' అని స్పష్టం చేశారు. తాను హిందూత్వ కోసం పనిచేస్తానని చెప్పారు.

## బనకచర్లకు బ్రేక్

### అనుమతులకు కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ నో
### ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయి జిడబ్లుడిటి తీర్పును పరిశీలించాల్సి ఉంది
### పోలవరంబనకచర్ల లింక్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలకు చుక్కెదురు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎపి ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలు, వాదనలు నెగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలను కేం ద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిగణలోకి తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టుపై ఇప్పటికే అనేక అభ్యంతరాలు వచ్చాయని కేంద్ర పర్యావరణ ని పుణుల కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టు కు అనుమతి ఇచ్చే ముందు గోదావరి వాటర్ డి స్పూట్ ట్రిబ్యునల్(జిడబ్లుడిటి)తీర్పును సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని తెలిపింది. ప్రాజెక్టు నిర్మాణానికి పర్యావరణ అనుమతు ఇ వ్వడానికి ముందు సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి)ని సంప్రదించాల్సి ఉంటుందని కమి టీ అభిప్రాయపడింది. బనకచర్ల ప్రాజెక్టుకు ఎ లాంటి అనుమతులు ఇవ్వరాదని కోరుతూ ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ ను కలుసుకుని అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం నాడు బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర ప ర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేయడం గ మనార్హం. గోదావరిపై ఎలాంటి నీటి కేటాయింపులు లేకుండా ఏపి ప్రభుత్వం అక్రమంగా తలపెట్టిన బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ను అడ్డు కోవడంతో పాటు ప్రాజెక్టు టెండర్లను కూడా నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలు సందర్భాల్లో కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ కు బహిరంగ లేఖ రాశారు. ఎపి ప్రభుత్వం చర్యలు గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఏపి పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు దక్కాల్సిన గోదావరి నది జలాల వాటా హక్కును ప్రత్యక్షంగా దిక్కరించడమే అవుతుందని రాష్ట్ర



ప్రభుత్వం గట్టిగా తన వాదనలను కేంద్రం ముందు ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడే కారణం బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వలేమని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చడం రాష్ట్ర ప్రభుత్వ విజయంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది ఎపి ప్రభుత్వానికి షాక్ అని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిడియే ఇందుకు కారణమని ఆయన తెలిపారు. గోదావరిలో వరద జలాలను సమగ్రంగా లెక్కించాల్సిందేనని, సెంట్రల్ వాటర్ కమిషన్ తో సంప్రదింపులు జరిపి వరద జలాలను లెక్కలు తేల్చాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు గోదావరి నది జలాల అవార్డుకు విరుద్ధంగా ఉందని ఫిర్యాదులు ఉన్న నేపథ్యంలో అంతరాష్ట్ర సమస్యలను ముందుగా పరిష్కరించాలని ఆయన కోరారు.

### సెంటిమెంట్ ను రగిలిచే యత్నం

బనకచర్ల ప్రాజెక్టుతో మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ ను రగిలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ డ్రామాలు చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. గోదావరి నదిలో వరద నీటి లభ్యత, అంతరాష్ట్ర అంశాల పరిశీలన తరువాతే కేంద్ర నిర్ణయం తీసుకుంటుందని సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. తాము మొదటి నుంచి చెప్పినదానికే కట్టుబడి ఉన్నామని, కేంద్రానికి అన్ని రాష్ట్రాలు సమానమేనని ఆయన వెల్లడించారు. నిబంధనల ప్రకారమే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ఆయన ప్రశ్నించారు.

### మేము స్వాగతిస్తున్నాం

సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లూసి), గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యూనల్(జిడబ్లూటి) పరిశీలించకుండా బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. తెలంగాణ నీటి హక్కులకు కాపాడడంలో తాము ముందుంటామని ఆయన తెలిపారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం, 01-07-2025



## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అదికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గత 2 సంవత్సరాలలో పోలిస్తే ఈసారి ఎస్ఎస్సి ఉత్తీర్ణత సగటు మెరుగుపడింది



### జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఎస్సెస్సీ టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత 2 సంవత్సరాలలో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత శాతం సగటు మెరుగుపడిందని జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. పదవ తరగతి 2024 - 2025 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇదివరకటి రెండు సంవత్సరాలలో పోలిస్తే, ఈసారి పదవ తరగతిలో జిల్లాలో సగటు ఉత్తీర్ణత మెరుగుపడిందని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే నాణ్యమైన విద్యా బోధనపై దృష్టిని కేంద్రీకరించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులకు క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వసతుల కొరత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎస్సెస్సీలో మెరుగైన ఫలితాల సాధన, అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు. ఎస్సెస్సీలో 586 మార్కులు సాధించిన డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట రక్షితను అభినందిస్తూ ముఖ్య అతిథులు సత్కరించారు. అలాగే, 584 మార్కులు సాధించిన ఓరగంటి గంగాగోపాల్, గట్టు షైనీ, 582 మార్కులు పొందిన ఎస్. దీప్తి, డి. వైశాలి, 579 మార్కులు సాధించిన వై. కీర్తన, 577 మార్కులు సాధించిన అలేఖ్య, వై. గ్రీష్మ, జంగిటి అక్షరలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఘనంగా సన్మానించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పల్లికొండ, డొంకేశ్వర్, రాంపూర్, మెండోరా, అమ్రాద్, చౌట్పల్లి, జక్రాన్పల్లి, మోస్రా, కల్లెడి, రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా సత్కరించారు. ప్రభుత్వ బడులలో అత్యధికంగా విద్యార్థులను చేర్పించిన బోర్గం (పి) హైస్కూల్, బోధన్ రాకాసిపేట్ బాలికల ఉన్నత పాఠశాల, చిట్టాపూర్ ప్రైమరీ స్కూల్, తుంపల్లి ప్రైమరీ స్కూల్, ఫులాంగ్ బాలుర ఉచ్చతర ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎంలను కూడా సత్కరించారు. సోమవారం నాటితో పదవీ విరమణ చేసిన ముగ్గురు ఎంఈఓలు, ముగ్గురు హెచ్.ఎం లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, ఎం.ఈ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, గజిటెడ్ హెచ్.ఎంలు, కాంప్లెక్ హెచ్.ఎంలు, ఎంఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో తాసిల్దార్‌కు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు రిటైర్మెంట్ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్లో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,జాయింట్ కలెక్టర్, కలెక్టరేట్ సూపర్డెంట్ కారుమంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతిని తలెత్తుకుని నడిపించండి..

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ రవీంద్ర మాదిగ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసమైనా, మన బిడ్డల జీవితాలలో వెలుగులు నింపేందుకైనా యువతరం దండోరా ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొనాలని, భవిష్యత్తు రోజుల్లో మన జాతి బిడ్డలను తలెత్తుకొని నడిపించే విధంగా మన కార్యాచరణ కృష్ణ మాదిగ గారి ఆదేశాలనుసారం ముందుకు తీసుకెళ్లాలని, మన జీవిత ఆశయమైన వర్గీకరణ ఫలాలను కృష్ణ మాదిగ గారు జీవితం మొత్తం త్యాగం చేసి రిజర్వేషన్లు సాధించి పెట్టారని తెలియజేశారు.జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని, కృష్ణ మాదిగ గారి పుట్టినరోజును ఘనంగా నిర్వహించాలని కోరారు.అలాగే గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ అధ్యక్షుడుగా చాట్ల అనిల్, అధికార ప్రతినిధిగా చాట్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కొమ్ము అంబేద్కర్, చాట్ల శివకృష్ణలను, ప్రధాన కార్యదర్శిగా చాట్ల నాగరాజు, ప్రచార కార్యదర్శిగా మోదుగ మల్లేష్, కార్యదర్శిగా మార్కపూడి అశోక్ లను కమిటీ మెంబర్లుగా చాట్ల రాజా, చాట్ల ప్రభాకర్, పలిమల్ల వెంకయ్య, చాట్ల నాగేశ్వరరావు, చాట్ల శ్యామ్ న అలాగే గౌరవ అధ్యక్షులు సలహాదారులుగా చాట్ల వెంకన్న, మామిళ్ళ గోపాల్ రావు, చాట్ల భగవాన్, కొల్లి పుల్లారావు, చాట్ల కృష్ణ, చాట్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చాట్ల రాజేష్, వేల్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## అమర్లపూడి చిన్నరత్నం చిత్రపటానికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అమర్లపూడి చిన్నరత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్.వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి చిన్నరత్నం దిశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు ఓర్స్ వీరభద్రం, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్ కే పాషా, వందనం మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు, వందనం గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం సంజీవరెడ్డి, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే కాసిం , కాంగ్రెస్ నాయకులు మోహిన్, గురక శ్రీనివాసరెడ్డి, ఉదండ్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు...

### బంచరాయితండ లో అంబరానంటిన పీరీలు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని బంచరాయితండ గ్రామం లో సోమవారం ఘనంగా పీరిల్ల పండగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బానోత్ బాలు మరియు భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటున్నారు. 9 రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా లాల్ సాహెబ్, రణ హుస్సేన్ పీరీలను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి పీరీలను బయటకు తీసినప్పుడు ముందుగా లాల్ సహాబ్ పీరు ను కొబ్బరికాయ కొట్టి బయటికి తీస్తారు. ఆ తరువాత రణ హుస్సేన్ పీరీలను మేకపోతులు, గొర్రెపోతులను, బలి ఇచ్చిన తరువాత రణ హుస్సేన్ పీర్ను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దునికి చావడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. గుండంలో దొరికిన ఆ తరువాత గుండం చుట్టూ దూల ఆటలు ఆడి గ్రామాలలోకి తిప్పుతారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీకాంత్, భీముడు, శ్రీను, లాలు, అశోక్, ఉదయ్, గణేష్, శేఖర్, వినోద్, సుధాకర్, నరేష్, పూర్ణ, భాస్కర్, సుక్య, బిచ్య సాదు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైమరీ పాఠశాలలో సమస్యలు



### అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల శిథిలావస్థ భవనానికి కొంత మరమ్మత్తు చేపట్టి నప్పటికీ కొన్ని తలుపులు అధ్వానంగా దర్శన మిస్తున్నాయి. అలాగే పాఠశాలకు ప్రహరీ అవసరం ఉందని గ్రామస్తులు తెలిపారు. ప్రహరీ లేకపోవడం వల్ల పాఠశాల ఆవరణలో పశువులు మరియు ఇతర జంతువులు ప్రవేశించే అవకాశం ఉంది. ఏళ్ల క్రితం కట్టిన భవనం శిథిలావస్థంకు చేరుకుందని నూతన భవనం కావాలని విద్యార్థినీ విద్యార్థులు తల్లి దండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రాపౌట్ బడులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సర్కారు బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సోమవారం మండల విద్యా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. జూన్ 6 నుంచి 12 వరకు నిర్వహించిన బడిబాట సందర్భంగా నూతనంగా నమోదైన ప్రవేశాల గురించి ఒక్కో మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు విద్యార్థులు ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వ బడులలో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, భర్తీ అయిన టీచర్ల ఖాళీలు, నాణ్యమైన విద్యా బోధన, ఉచితంగా యూనిఫామ్ లు, టెక్స్ట్ బుక్కులు, నోట్ బుక్కులు సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఈ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైన బడులలో కిచెన్ షెడ్ లు వంటి వాటి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని, నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఈఓ అశోక్, ఎంఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-07-2025


# పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికుల దోచుకుంటున్న ప్రభుత్వాలు

**అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం, మడుపల్లి**




టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

పెట్టుబడుతారు వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామికులకు శ్రమకు తగిన ప్రతిఫలం చెల్లించకుండా శ్రామికుల శ్రమను దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో చింతకాని మండల కేంద్రంలో స్థానిక రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ శ్రామికులు రోజుకి 24 గంటలు 9 గంటలకు కష్టపడి పని చేసిన గాని వారి శ్రమను దోచుకుంటున్నారు. తప్ప వారికి ఇవ్వవలసిన బానిసలు కానీ వేతనాలు కానీ సరైన సమయంలో అందించకపోవడం వారితో వ్యతిరేకిస్తూ వారిని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి పాలన ఉన్నంతకాలం అన్యాయం చేస్తూనే ఉంటుందని అలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుందన్నారు. మరోపక్క తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా ఖజానాలో డబ్బు లేదని ప్రభుత్వం హాయంలో విచ్చలవిడిగా ఖర్చులు పెట్టి ప్రజలపై 7000 కోట్ల అప్పు చేసిందని కల్లబొలు కబుర్లు చెబుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు 7 వేల కోట్ల అప్పు ఉన్న సంగతి కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం వచ్చినా పేద ప్రజలను మోసం చేయడమే తప్ప వారికి చేసేది ఏమీ లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తే అర్థమవుతుంది అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డులు పింఛన్లు గృహలక్ష్మి కింద విద్యుత్తు ఇలాంటివేవీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకం మన్నారు కేవలం ఒక్కటంటే ఒక్కటే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం అనే పథకాన్ని చేసి చూపించాలి తప్ప మిగతా పథకాలు ఏమి ప్రజలకు అంద లేద న్నారు. కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్య దర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య, దేశ పోయిన ఉపేందర్ ,షేక్ మౌలానా,సత్యం, కృష్ణమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆసుపత్రిలో సోమవారం రోజు కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు అప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అవసరం మేరకు చూపు మందగించిన వ్యక్తులు అద్దాలు వాడాలని తెలిపారు. కంటి వ్యాయామాలు చేయాలని, మొబైల్ వినియోగం తగ్గించాలని, ఆకుకూరలు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూరపాటి అనంత రాజు పదవి విరమణ సన్మానంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు. 30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న చింతకాని తహాసిల్దార్ కూరపాటి అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహాసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి. హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం పొంది చదువుకున్న పాఠశాలకు ఫస్ట్ నేల జీతం విరాళం

**రామావత్ ప్రకాష్ నాయక్**



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్

లింగంపేట్ మండలం,లోని కొండాపూర్ తాండకు చెందిన రామవత్ ప్రకాష్ నాయక్ అనే యువకుడు ఉన్నత ఉద్యోగం సాధించి, తన మొదటి నెల జీతాన్ని తన గ్రామ అభివృద్ధికి విరాళంగా ఇచ్చారు. సాధారణ కుటుంబం నుండి వచ్చినప్పటికీ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. "కన్నతల్లిని, కన్న ఊరును మరువరాదు" అనే మాటను నిజం చేస్తూ, తాను చదువుకున్న పాఠశాలకు ఒక సౌండ్ బాక్స్, కార్యాలయానికి ఒక వీల్ చైర్ అందించడమే కాకుండా, గ్రామంలోని దేవాలయానికి కూడా విరాళం ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. అతని గొప్ప మనసుకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

# ముద్దేలి లో జులై 3న మౌలాలి సవారీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని ముద్దేలి గ్రామము లో జులై 3 గురువారం రోజున దర్గా వద్ద మౌలాలి సవారి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి షాదుల్లా, గులాం అలీ, బంధు సాబ్, ఖాసీం,ఖదీర్, గౌస్ మియా, చోటే సాబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల న్యూ డెమొక్రసీ కార్యాలయంలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మదార్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. దేశంలో సంఘటిత,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అంతంత మాత్రంగా ఉన్న హక్కుల కు భంగం కలిగిస్తూ,కార్పొరేట్ శక్తులకు,పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ,బడా వ్యాపార సంస్థల అనుకూల విధానాలతో పాలన కొనసాగిస్తుందని అన్నారు కేంద్ర బడ్జెట్ లో విద్యా,వైద్యం,ఉపాధి హామీ లాంటి సమాజిక సంక్షేమాలకు నిధులు తగ్గించింది. నిత్యావసర వస్తువులపై అధిక పన్నులు విధిస్తూ పేద ప్రజలపై పెను భారాలు మోపింది. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుందన్నారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,అసంఘటిత రంగంలో




పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికుల కి భద్రతతో కూడిన చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, జాతోత్ బిక్షపతి,సట్ల యాకయ్య,వీరన్న సాయబ్ హుస్సేన్,అరుణోదయ కన్వీనర్ బద్ధుల పాపయ్య పాల్గొన్నారు.

# 'క్లబ్ సభ్యుల సహకారంతోనే ప్రాజెక్టులు విజయవంతం, అవార్డులు సొంతం'

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు**

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాదుకు 2024 - 25 అవార్డుల పంట**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు చెందిన క్లబ్ సభ్యుల అందరి సహాయ సహకారంతోనే ప్రాజెక్టులు విజయవంతమై అత్యధిక అవార్డులు సొంతమయ్యాయని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు సంతోషం వ్యక్తం చేశారు. 2024-25 వ సంవత్సర కార్యచరణలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ రోటరీ జిల్లా 3150 పరిధిలో అవార్డుల దుందుభి మోగించింది. ఆదివారం రాత్రి హైదరాబాద్ లోనీ ప్రముఖ కన్వెన్షన్ లో రోటరీ జిల్లా 3150 గవర్నర్ శరత్ చౌదరి అధ్యక్షతన జిల్లా అవార్డ్స్ చైర్మన్ విష్ణు బాబు సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లా అవార్డ్స్ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని 100 క్లబ్ లలో రోటరీ క్లబ్ ఆఫ్ అత్యున్నత స్థానాలతో పాటు ప్రముఖమైన అవార్డులన్నీ అందాయని అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ అవార్డులు రావడానికి వెన్నంటే కృషిచేసిన రోటరీ సభ్యులందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దీనికి సహకరించిన మీడియా వ్యవస్థకూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరి సహకారంతో పబ్లిక్ రిలేషన్ పబ్లిక్ ఇమేజ్ మెరుగుపడిందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి క్లబ్ తరఫున కార్యదర్శి గంగారెడ్డి, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ ధాత్రిక గౌతమ్, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, చిలక ప్రకాష్, రాజ్ కుమార్ సుబేదార్, జితేంద్ర మలాని, సతీష్ షా, ధీరజ్ రెడ్డి, శ్యాసుందర్ ఆగర్వాల్, శ్రీకాంత్ జవహార్, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అవార్డుల వివరాలు కాకతీయ రీజియన్ లో ఉత్తమ క్లబ్, ఉత్తమ అధ్యక్షుడు, ఉత్తమ కార్యదర్శి లతో పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకు ముఖ్యంగా డిజిటల్ ఎక్సరే, టైలరింగ్ యూనిట్, కేజీబీవీకి డ్యూయల్ కాట్ బెడ్స్, గుత్పా లో బాలికలకు షో శోచలయలు, ఉచిత కృత్రిమ జైపూర్ కాలు, మహిళల సాధికారతకు ఏర్పాటు చేసిన టైలరింగ్ యూనిట్ తదితర అంశాలకు ఉత్తమ అవార్డులను అందజేశారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దాసరి రాహుల్ ప్రదీప్

**పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జ్ దాసరి రాహుల్ ప్రదీప్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది, వారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని దాసరి రాహుల్ ప్రదీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ తల్లిదండ్రులైన దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను చేస్తూ యువతకు మార్గదర్శిగా నిలుస్తూ ఎన్నో సేవ కార్యక్రమాలను చేస్తు, అన్నా అంటే నేనున్నానని ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ఉంటారని కొని ఆడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, ఆ ఏడుకొండల స్వామి కృపాకటాక్షాలు వారిపై వారి కుటుంబానిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# శివాలయంలో ప్రదుష అభిషేకం నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ప్రముఖ శైవ క్షేత్రం అయిన శ్రీ చక్రేశ్వర శివాలయంలో ప్రదుష పూజ అభిషేకం నిర్వహిం చాలని సోమవారం ఆలయ ఈఓ రాములు, చైర్మన్ హరికాంత్ చారికి భక్తులు వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ప్రదుష పూజ అభిషేకం అన్ని దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న శివాలయాలలో జరుపు తున్నారని చక్రేశ్వర శివాల యంలో కూడా ప్రదుష సమయంలో శివ అభిషేకం నిర్వహించాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో లోకం శ్రీనివాస్, పూర్మ సతీష్ తదితరులు పాల్గొనారు.

# ఆర్యవైశ్యుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత కొన్ని దశాబ్దాలుగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నానని అదే పరంపరను కొనసాగిస్తూ ఆర్యవైశ్యుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా అన్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సేవలందించిన తాను అయిన జూలై 6న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివాజీ నగర్ లోని శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల మాణిక్ భవన్ లో అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం పట్టణంలోని ఆర్యవైశ్యులంతా తనకు మద్దతు తెలిపి ఈ ఎన్నికల్లో శాశ్వత సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేసి అలాగే తమ ప్యానెల్ సభ్యులను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాము చేసేదే చెప్తామని చెప్పింది చేస్తామని ఆయన అన్నారు. తాము ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా 2001 నుంచి 27వ సంవత్సరం వరకు సేవలు అందించాలని, ఆ సమయంలోనే ఆర్యవైశ్యులకు ఒక కళ్యాణ మండపము ఉండాలనే సంకల్పంతో తన సొంత నిధులతో ఒక ఎకరం స్థలంలో న్యాల్కల్ రోడ్ లో కళ్యాణమండపం విరాళంగా ఇచ్చానన్నారు. దాతల సహకారం కూడా తీసుకొని నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే పేద ఆర్యవైశ్య ఉత్తమ విద్యార్థుల ఉన్నత చదువులు ఆర్థిక లోటు పరంగా మధ్యలో ఆగిపోకూడదని సంకల్పంతో తాను చైర్మన్గా ఉంటూ మరికొంతమంది ట్రస్ట్ లీడర్ సహకారంతో శ్రీ వాసవి సేవా సమితి ఏర్పాటు చేసి సుమారు 5 లక్షల రూపాయల వరకు స్కాలర్షిప్ అందజేశామన్నారు. అంతేకాకుండా 2023 - 2024 సంవత్సరానికి గాను జిల్లా ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షునిగా సేవలందించి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లోని ఆర్యవైశ్య సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ఆర్యవైశ్యలను రాజకీయంగా రాణించాలని ప్రభుత్వ కార్యదర్శిలను, వారి కార్యవర్గన్ని చైతన్యవంతులను చేశామన్నారు. తనకు మరొకసారి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఆర్య వైశ్యులు అవకాశం కల్పించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు సంపత్, సంతోష్, నంగునూరి వాసు, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-07-2025


# ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

**రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ తాజా మాజీ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్**

**రొటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్‌కు జిల్లాస్థాయి పురస్కారాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ తాజా మాజీ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ లో జరిగిన రొటరీ డిస్ట్రిక్ట్ 3150 "డిస్ట్రిక్ట్ అవార్డ్స్ నైట్" కార్యక్రమంలో రొటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్‌కి అనేక పురస్కారాలు అందుకున్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ శరత్ చౌదరి ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా జెమ్స్ నిజామాబాద్‌కి లభించిన పురస్కారాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డిస్ట్రిక్ట్ సిటేషన్స్, యాక్షన్ ప్లాన్ ఛాంపియన్స్ సిల్వర్ మెడల్, కంప్లయెన్స్ గోల్డ్ మెడల్, ఎంగేజ్‌మెంట్ సిల్వర్ మెడల్, ఇంపాక్ట్ రోటరీ ఫౌండేషన్ బ్రాంజ్ మెడల్, ఇంపాక్ట్ సర్వీస్ గోల్డ్ మెడల్, రీచ్ సిల్వర్ మెడల్ అనుకున్నారు. అదేవిధంగా ప్రత్యేక క్లబ్ అవార్డ్స్ లో డిస్టిక్ లెవెల్ 3150 బ్రాంజ్ అవార్డు, డిస్టిక్ ఫౌండేషన్ షైర్ అవార్డు రంజిత్ సింగ్ ఠాకూర్ అవార్డులు అందుకున్నారు. ఈ ఘనతలు క్లబ్‌కి సేవా ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయని తాజా మాజీ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్క సభ్యుడు తమ సహాయ సహకారాలతో, శ్రద్ధతో ఈ విజయానికి కారకులయ్యారని, ఈ అవార్డులు మా బాధ్యతను మరింత పెంచాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా చేపట్టి రోటరీ పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సంకల్పిస్తున్నాం అన్నారు. సమాజ అభివృద్ధికి రొటరీ చేస్తున్న సేవలే ఈ పురస్కారాలకు కారణం అవుతాయన్నారు. ఈ మెడల్స్ సాధించడం సభ్యుల ందరికి గర్వకారణం అని సభ్యులందరినీ ప్రశంసించారు. ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, డిస్టిక్ ఆఫీసర్ రంజిత్ సింగ్ ఠాకూర్, ఇన్కమింగ్ ప్రెసిడెంట్, సెక్రెటరీ, గిరీష్ కుమార్, ఎల్లంకి రాజ శేఖర్ సభ్యులు కలిసి ఈ పురస్కారాలను తమ క్లబ్ తరఫున కొంపల్లిలో ప్రముఖ కన్వెన్షన్ లో అవార్డులు అందుకున్నారు.

# "కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ"

**సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఇల్లు లేని పేదలకు ఇళ్ల మంజూరు..**

**రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం**

**ఇచ్చిన 6 హామీలు అమలు చేస్తూ హామీ ఇవ్వని పథకాలనూ అమలు చేస్తున్నాం**

**స్కాములు, కమిషన్లు, కబ్జాలు కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాం**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడుతూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నమన్నారు. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలోని నాందేవ్ వాడ, సీఎం రోడ్, టెలిఫోన్ కాలనీ, గోశాల సతీష్ నగర్ ఆటోనగర్ ప్రాంతాల లబ్ధిదారులకు ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలు అందిస్తూ వారి ఇంటి పనులు ప్రారంభిస్తున్నమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు అయ్యాయన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి 13 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, త్వరలో ఇంకా 2200 లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం అన్నారు. రూ.500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోస అందజేస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం అన్నారు. అంతేకానీ విమర్శిస్తున్న ప్రతిపక్షాల మాదిరిగా స్కాములు, కమిషన్లు, కబ్జాలు చేసి కుటుంబా అభివృద్ధి పార్టీ నాయకుల అభివృద్ధి కాకుండా పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు, జావిద్ అక్రమ్, ఖుద్దూస్, నరాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్‌కి ఎప్పుడూ అండగా ఉంటుంది

**విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలి**

**ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ లో టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీకి యూత్ ఎల్లప్పుడూ వెన్నెముకలా ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ,డివిజన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు..

# బాన్సువాడలో ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేడు మంగళవారం డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేశాయిపేట్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలు-నష్టాలు అనే వ్యాస రచన, పోచారం ప్రాథమిక పాఠశాలలో చిత్రలేఖనం,రాంపూర్ ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో ప్లాస్టిక్ అవేర్నెస్ పై స్పీచ్, చిత్రలేఖనమ్ మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు బెజగం వెంకటరమణ టీచర్, డాక్టర్ సుద్దాల అంజిరెడ్డి ,కార్యదర్శి ఖలీడ్,లయన్ మోహన్ నాయక్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు కె.వీరప్ప,నక్కప్రవీన్ ,మోరీల్ సంతోష్ ,అమర్ సింగ్ ఉపాధ్యా యులు నరసింహ రాజు ,సభావత్ రాజు,బాల్ సింగ్ ,శ్రీనివాస్ ,కిషన్ ,రాంజెట్టి ,గ్రామపెద్దలు మోహన్ రెడ్డి, పర్వగౌండ ,గణేష్ ,అజిమ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర్ పాఠశాల కు బెంచుల వితరణ..




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలం లోని ప్రాథమిక పాఠశాల సోమేశ్వర్ టెంపుల్ రోడ్ పాఠశాల లకు పి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ తరపున పోచారం సురేందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచులను అందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మహేందర్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ రావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , మహేందర్, మాజీ ఎంపీటీసీ పద్మ వీరేశం,మాజీ సర్పంచులు పద్మ వీరేశం,నాయిని మొగలయ్య, భీమ గంగారాం, గ్రామ సెక్రటరీ నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ భీమ రాము ,ఉపాధ్యాయులు శ్యామ్ గౌడ్, ప్రసన్న జ్యోతి, గ్రామ పెద్దలు, యువకులు,పాల్గొన్నారు.

# కంజర్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మోపాల్ మండలం కంజర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో చేపట్టిన పనుల గురించి ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ. 11.20 లక్షల నిధులు మంజూరు కాగా, తాగునీటి వసతి, విద్యుత్, ఫ్లోరింగ్ తదితర ప్రతిపాదిత పనులన్నీ పూర్తి అయ్యాయని హెచ్. ఎం. గోపాలచారి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా ఏమైనా వసతులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఈఓ అశోక్, ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగారిని కలిసిన ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



హైదరాబాద్ ప్రగతి భవన్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నూత నంగా నియమించ బడినటు వంటి ధనసరి సీతక్కని సోమవారం నాడు మర్యాద పూర్వ కంగా కలిసిన మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ ,పాల్గొన్నారు.

# డివైఎస్ఓ ముత్తెన్నకు ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా యువజన క్రీడల అధికారిగా 34 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగ సేవలు అందించిన జక్కుల ముత్తెన్నకు ఆ కార్యాలయ సిబ్బంది ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు పలికింది. ఓ వ్యవసాయ కుటుంబానికి చెందిన ముత్తెన్న జిల్లా అధికారిగా సమర్థవంతమైన బాధ్యతల నిర్వర్తించడం పట్ల పలువురు ఆయన సేవలను అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా ఎటువంటి పనినైన ఇతరుల సహాయ సహకారాలతో పాటు తనకున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పాలనాపరంగా నిరుద్యోగ యువతకు పథకాలు అందించడంలోనూ, యువజన ఉత్సవాల్లో నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ, తదనంతరం వచ్చిన క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా నిర్వహించే వివిధ క్రీడాంశాల నిర్వహణలో తన ముద్రను వేసుకున్నారని కొనియాడారు. అంతేకాకుండా మాక్లూర్ మండల ప్రత్యేక అధికారిగాను వ్యవహరించారు. స్టేడియం కోసం కేటాయించబడిన నిజామాబాద్ నగరంలోని ముబారక్ నగర్ శివారులో గల 106 సర్వే నంబర్ స్థలాన్ని కాపాడడంలో ఆయన ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో, ప్రజా ప్రతినిధులతో, క్రీడా సంఘాల ప్రతినిధులతో మమేకమై సహకరించారు. జహీరాబాద్ లో పై చదువులు చదువుకొని మహబూబ్ నగర్ లో ప్రభుత్వ ఉద్యోగంలో చేరి నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో ఆయన అధికార కర్తవ్య బాధ్యతలను నిర్వర్తించారు. మృదుస్వభావి అయిన ముత్తెన్న అందరితోనూ అమితంగా ఉంటూ ఎవరితోనూ విభేదాలు లేకుండా, ఎవరినీ నొప్పించకుండా ఎటువంటి మచ్చలేకుండా మూడు దశాబ్దాల ప్రభుత్వ ఉద్యోగ కర్తవ్యాన్ని ముగించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన



చేసిన సేవలను, సిబ్బందికి ఇచ్చిన సహాయ సహకారాన్ని మరువలేమంటూ పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను, సన్మాన పత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గంగా దాస్, సురేష్, కబడ్డీ కోచ్ ప్రశాంత్ కుమార్, ఆర్చరీ కోచ్ మురళి, శేఖర్, సందీప్, సతీష్, మహేష్, రాజేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుగా దరువు అంజన్న నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు ,ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్,టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు...

TIMES OF VARTHA (01-07-2025)_times of varha main (13-2).qxd 7/1/2025 9:32 AM Page 5



# వికలాంగుల హక్కులకు గళం

**23 డిమాండ్లతో ప్రభుత్వానికి వినతి**

**చర్యలు తీసుకోకపోతే ఉద్యమ ఉధృతి**

**విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు పెద్దపెల్లి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వికలాంగుల హక్కుల కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ మండలాల నుంచి వచ్చిన వికలాంగుల సంఘాల నాయకులు పాల్గొని, 23 కీలక డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపెల్లి సత్య నారాయణ మాట్లాడుతూ, వికలాంగులకు స్థానిక సంస్థలలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, వికలాంగుల పెన్షన్ 6వేల రూపాయలకు పెంచాలని, తీవ్రమైన వైకల్యం ఉన్న వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అన్ని శాఖలలో నాలుగు శాతం ఉద్యోగాలను క్యాడర్ స్ట్రెంగ్త్‌కు అను గుణంగా భర్తీ చేయాలని, రోస్టర్ నంబర్లు 10లోపు సవరించా లన్నారు. రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టసవరణ ఆర్డినెన్స్ జారీ చేయాలని, వికలాంగుల హక్కుల చట్టం%-%2016ను అమలు చేయడానికి స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘాలు, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ, రైల్వేల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో పాటు యాదగిరిగుట్టలో తిరుపతి తరహాలో ఆసుపత్రిని స్థాపించాలని కోరారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం, అంగన్వాడీ ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వడం, సివిల్ కాంట్రాక్టుల్లో 5 శాతం రిజర్వేషన్, ప్రభుత్వ భవనాల్లో ర్యాంపులు ఏర్పాటు, ప్రతి వికలాంగు నికి 50వేల రూపాయల ఆరోగ్య బీమా కార్డు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ఇందూరి రమేష్, నాయకులు బొద్దుల బుచ్చిరాజం, దురిశెట్టి లక్ష్మణ్, మాడావి షేక్ రావు, కొంతం రాజు, భూక్య కిషన్, నాయిని చిలకయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు బానోతు సుశీల, నాయకురాలు బానోతు అఖిల లు పాల్గొన్నారు.



# వామపక్ష నాయకులపై నిర్బంధాన్ని ఖండిస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీ, ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను ధర్నాచౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ అమిత్ షా పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకులను ముందస్తు పేరుతో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి ఆందోళనలకు, నిరసనలకు పిలుపు ఇవ్వకున్నా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ఈ అక్రమ అరెస్టుల వల్ల వ్యక్తిగత బిజీ షెడ్యూల్ పనులను చేసుకోలేకపోతున్నారన్నారు. ఇది వ్యక్తి స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా ఇలా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం పోలీసులకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరసనలకు పిలుపునిచ్చిన సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని అర్థం చేసుకుంటామని, కానీ నిరసనలకు పిలుపునివ్వని పార్టీల, సంఘాల నాయకులను అరెస్టుచేసి గంటల తరబడి పోలీసుస్టేషన్లలో కూర్చోబెట్టడం మానుకోవాలన్నారు. ప్రజలకోసం పనిచేసే వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులపై పోలీసు నిర్బంధాన్ని, అక్రమ, అరెస్టులను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు. అమిత్ షా నిజామాబాద్ జిల్లా పర్యటన వల్ల జిల్లా ప్రజలకు, రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పసుపు బోర్డును మరోసారి ప్రారంభించడం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పసుపు బోర్డుకు అధికారులను, సిబ్బందిని, నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఎం. నరేందర్, జిల్లా నాయకులు డి. రాజేశ్వర్, కే. గంగాధర్, ఎం. సుధాకర్, డి. కిషన్, సీపీఎం జిల్లా నాయకులు బి. సుజాత పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, వివిధ ప్రజాసంఘాల నాయకులు కిషన్, సృజన్, గంగాధర్ చరణ్, సంతోష్, లక్ష్మి, వసంత్, సాయిలు, నరేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలి

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ప్రజల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుంచి 28 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.




# అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్వర్యంలో నారాయణ స్కూల్ ముందు ధర్నా**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ స్కూల్ ముందట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురాం, అంజలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నారాయణ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే నిజామాబాద్ నగరంలోని నారాయణ స్కూల్ ముందట ధర్నా నిర్వహిస్తూ నారాయణ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల మాదిరిగా రక్తం పిలుస్తూ వేల కొద్ది రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా స్టేషనరీ పేరు తోటి ఒక విద్యార్థి దగ్గర 21 వేల రూపాయలు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. వెంటనే దీని పైన విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, దాంతోపాటు ఫీజు నియంత్రణ చట్టం అమలు అయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు డిమాండ్ చేశారు. తక్షణమే నారాయణ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు ఇస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్య దర్శి కుషాల్, నాయకులు నవీన్, కృష్ణ, టోకు, లక్ష్మణ్, రమేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ మహబూబ్ అలీ పదవి విరమణ సన్మాన సభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త






చిన్న గూడూర్ తాసిల్దార్ పదవి విరమణ సన్మాన సభ కార్యాలయంలో ఏర్పాటు చేయగా ఈ సభకు ముఖ్య అతిథిగా తొర్రూర్ ఆర్డీవో గణేష్ హాజరయ్యారు అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం మండలాల తాసిల్దార్లు ఈ సన్మాన సభకు విచ్చేసి తహసిల్దార్ మహబూబ్ అలీ తో ఉన్న సన్నిహిత సంబంధాన్ని పంచుకున్నారు ఈ సభకు విచ్చేసిన తహసిల్దార్లు పదవీ విరమణ చేస్తున్న తహసిల్దార్ కు తన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని అనంతరం తాసిల్దార్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు వల్లూరి కృష్ణారెడ్డి కార్యాలయ ఉద్యోగస్తులు ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# బాన్సువాడలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఒకరోజు శాంతియుత దీక్ష విజయవంతం...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు చేపట్టినటువంటి శాంతియుత దీక్షలలో భాగంగా సోమవారం నాడు బాన్సువాడ పట్టణంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో టి యు ఎఫ్ ఆధ్వర్యంలో ఒకరోజు శాంతియుత దీక్ష చేపట్టి విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి యు ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు, ఉద్యమ కారులకు 250 గజాల స్థలం తో పాటు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం, 25000 పెన్షన్, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యమకారులకు హెల్త్ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20% ప్రత్యేక హెూదా ఇవ్వాలని కోరుతూ ఒక రోజు శాంతి యుత దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్త, జిల్లా ఉపాధ్యక్షులు ఆరగొండ వార్ హనుమాన్లు (నసురుల్లాబాద్), సాయిరాం (ఎల్లారెడ్డి), బాబా గౌడ్ (బిచ్కుంద), జిల్లా సహాయ కార్యదర్శి బోడ రామచందర్, బాన్స్వాడ మండల ప్రధాన కార్యదర్శి చందు, బాన్స్వాడ జుక్కల్ నియోజకవర్గాల కార్యవర్గ సాయికుమార్, శ్యామ్, కృష్ణ, గంగారం, మహేష్, భాస్కర్ గౌడ్, మారుతి, ముసురుల్లాబాద్ మండల అధ్యక్షులు పవన్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీకృతి హాస్పిటల్ ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయిలుని కలిసి

**హార్థిక శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ సంఘ నాయకులు...**



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ఇటీవలే నూతనంగా శ్రీకృతి హాస్పిటల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. బాన్సువాడ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ నిరంతరం వైద్య సేవలు అందించడం కోసం ఏర్పాటు చేసినటువంటి శ్రీకృతి హాస్పిటల్ డాక్టర్స్ మన్నె సాయిలు ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్, సౌజన్య డాక్టర్ ఎంబీబీఎస్ డి డి వి ఎల్ స్కిన్ స్పెషలిస్ట్ లను సోమవారం నాడు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్స్ వాడ అంబేద్కర్ సంఘం మాల మహానాడు ఈ కార్య క్రమంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, బోర్లం గ్రామ మాల మహానాడు అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలు, అంబేద్కర్ సంఘ సభ్యులు మన్నె సురేష్, బోర్లం మాల మహానాడు క్యాషియర్ పోతురాజు సాయిలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు రుణాలు మంజూరు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు ఇబ్బంది తొలగించడానికి రుణాలు మంజూరు చేస్తున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం బోధన్ పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహేతో ,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలలోఎటు వంటి జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. బిల్లులు మంజూరు అయ్యేంత వరకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి స్వయం సహాయక సంఘాల ద్వారా మంజూరు చేస్తున్నట్లు వివరించారు. లక్షన్నర వరకు గ్రూపుల ద్వారా రుణం అందజేస్తు న్నామన్నారు. నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు ఇసుక రవాణా చేసే వాహన దారుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బేస్మెంట్ పూర్తి అయిన వారికి వెంటనే బిల్లులు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో 2500 ఇండ్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని ఇండ్లు నిర్మించుకుటున్న లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. బోధన్ పట్టణంలో పారిశుద్ధ్య పనులకు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులు ఎంపిడిఓ, తాసిల్దార్లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కన్నుల పండుగగా జగన్నాధుని రథయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో సోమవారం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగన్నాథ్ రథయాత్ర ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది.పూరి జగన్నాధుని రథయాత్రను అందంగా అలంకరించి, భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ కోలాటం ఆడుతూ ఆనందోత్సవాల నడుమ రథయాత్ర కొనసాగింది.ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, శ్రీమాన్ వైష్ణవాంగ్రీ సేవక్ దాస్ లు విచ్చేసి బల భద్ర, సుభద్ర,జగన్నాథ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..పూరి జగన్నాధుని దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలు భక్తి మార్గంలో నడవాలని సూచించారు.నేటి యువతరానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇస్కాన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి పట్టణ శివారులో నాలుగు ఎకరాల స్థలం కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆచన్ పల్లి నుండి ప్రారంభించిన రథయాత్ర శక్కర్ నగర్ చౌరస్తా, కొత్త బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత బస్ స్టాండ్,శివాలయం కమాన్ వరకు చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా మీదుగా టీటీడీ కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలో సాంస్కృతిక నిర్వహించి మహా ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు అశోక్ ఆత్మ సీతారాయి దాస్,రత్నమై రాధిక దేవిదాస్,కేశవ కరుణానిది దాస్,యాదవ్ పతి గోవింద్



దాస్,నర్సింలు ప్రభుజీ,తిమ్మన్న ప్రభుజీ, శివరాం ప్రభుజీ, గంగాస్వామి ప్రభుజీ,ఏసీపీ శ్రీనివాస్,సీఐ లు వెంకటనారాయణ, విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగా శంకర్, తూము శరత్ రెడ్డి, అంకు దాము, పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## ఓ దివ్యంగుని ఆవేదన..

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని మోసం చేశారు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన కమ్మరి రాజయ్య ఇందిరమ్మ ఇళ్లలో మంజూరు అయిందని అధికారులు ప్రకటించి మళ్లీ ఇప్పుడు రాలేదంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో బారాస నాయకులను కలిసి అధికారుల తీరు కాంగ్రెస్ నాయ కుల చేష్టలను వివరించారు. తనకి ఇల్లు మంజూరు అయింది ముగ్గు పోయాలని అధికారుల వద్దకు స్థానిక కాంగ్రెస్ నాయకుల వద్దకు వెళ్తే తమను కలవందే ఇల్లు ఎలా మంజూరు అయితదని ప్రశ్నిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దివ్యాంగు లకు ప్రాధాన్యత ఉంటుందని ప్రకటించినప్పటికిని వాస్తవ రూపంగా అమలు కావడం లేదని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పక్క ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నానని ఇందిరమ్మ పథకంలో ఇల్లు వచ్చిందని అధికారులు ప్రకటించడంతో సంతోషపడ్డాను అన్నారు. కానీ స్థానిక నాయకులు కొందరు కావాలని తన ఇల్లును రద్దు చేసినట్లు అనుమానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మీరైనా తన ఇంటి విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయిందా,



కాలేదా అనే విషయాన్ని చెప్పాలని బారాస నాయకులు కోరారు. ఇండ్లు ఉన్న వారికే ఇల్లు మంజూరు చేశారని పేదలకు మాత్రం మొండి చేయి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు పలువురు బారాస నాయకులను కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, బారాస రాష్ట్ర రైతు విభాగం మాజీ ఉపాధ్యక్షుడు గాదారి అశోక్ రెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అల్తాఫ్ హుస్సేన్, చాకలిరాజయ్య, తదితరులను కలిశారు. వెంటనే ఎంపీడీవో తో మాట్లాడి సమస్యను పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రానికి, జిల్లాకు డి. శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివి

### ఆయన కాంగ్రెస్ వాది, అమిత్ షా తో విగ్రహావిష్కరణ చేసి ఆయన ఆత్మకు క్షోభ పెట్టారు

### రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు తేలేని కేంద్ర మంత్రులు గాలికి తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తన రాజకీయ జీవితంలో రాష్ట్రానికి, జిల్లాకు ధర్మపురి శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. డి ఎస్ పూర్తిగా కాంగ్రెస్ వాది అని, కాంగ్రెస్ పార్టీలో పుట్టారు కాంగ్రెస్ పార్టీలో చనిపోయారన్నారు. అమిత్ షా తో విగ్రహావిష్కరణ చేసి ఆయన ఆత్మకు క్షోభ పెట్టారన్నారు. డి.ఎస్. బీజేపీ లోకి వెళ్ళలేదు కానీ డి.ఎస్. కు బీజేపీ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. ఆమిత్ షా నిజామాబాద్ కు వచ్చి అబద్దాలు చెప్పారన్నారు. బీజేపీ యేతర రాష్ట్రాల పై అవినీతి ఆరోపణలు చేయడం అమిత్ షా కు అలవాటుగా మారిందన్నారు. అధికారం చేతిలో ఉన్న బి.ఆర్.ఎస్. అవినీతి పై 10 ఏళ్లుగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రాజకీయ ఆరోపణలు తప్ప తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ఎన్ని సార్లు ప్రారంభిస్తారని, కార్యాలయాలు ప్రారంభిస్తే రైతులకు ఏం వస్తుందని సవాల్ చేశారు. దమ్ముంటే పసుపునకు రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సాంకేతిక సమస్యలు ఉన్నాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు వెళ్తాం అని స్పష్టం చేశారు.కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు తేలేదు, కేంద్ర మంత్రులు గాలికి తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, నాయకులు జావిద్ అక్రమ్, భక్తవత్సలం, విపుల్ గౌడ్, రేవతి, చాంగు భాయ్ పాల్గొన్నారు.

## నేడు తిప్పరం,పోతంగల్ కుర్దు రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల మొఖా పరిశీలన..

### తహసీల్దార్ రేణుక చౌహాన్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

భూసమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు, తిప్పరం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సుల మొఖా పరిశీలన నిర్వ హిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దర ఖాస్తు చేసుకున్న రైతులు గ్రామ పంచా యతీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల ఉ ంటుందని ఆమె తెలిపారు.ఉన్న ఫీల్డ్ లో వెళ్లి మొఖా పరిశీలన చేసి పరిష్కారం చేస్తా మని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఉద్యోగ విరమణ పొందిన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)

### శ్రీ వీరబ్రహ్మ చారిని సన్మానించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఈ రోజు ఉద్యోగ విరమణ పొందిన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ వీర బ్రహ్మ చారి ని జిల్లా కలెక్టరేట్ నందు ఆయన ఛాంబర్ లో శాలువా మరియు పూల మాల వేసి జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సుదీర్ఘ కాలం సేవలందించిన అదనపు కలెక్టర్ ఎంతో బాధ్యతాయుతమైన అధికారిగా పేరొందారని కొనియాడారు. అనంతరం వారి జీవితం కుటుంబ సభ్యులతో అనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన టెట్ పరీక్షలు.. 5న ప్రాథమిక కీ విడుదల

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్ 2025) పరీక్షలు సోమవారం ముగిశాయి. ఈ నెల 5వ తేదీన టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ వెల్లడించారు. ప్రాథమిక కీ లపై అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు తొమ్మిది రోజులు 16 సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరిగాయి. పేపర్ 1కు 63,261 మంది దరఖాస్తు చేసుకోగా, 47,224 మంది(74.65 శాతం) హాజరయ్యారు. అలాగే పేపర్ 2(మ్యాథ్స్ అండ్ సైన్స్)కు 66,686 మందికి గానూ 48,998 మంది(73.48) హాజరు కాగా, పేపర్ 2(సోషల్ స్టడీస్)కు 53,706 మందికిగానూ 41,207 మంది(76.73 శాతం) మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# తాసిల్దారుని ఘనంగా సన్మానించిన మండల వాసులు

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజును మండల ప్రజలు ఘనంగా సత్కరించారు. కూరపాటి అనంతరాజు రిటైర్మెంట్ సందర్భంగా కోదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్లో డిప్యూటీ తాసిల్దార్ వీరభద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, మండల తాసిల్దార్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, డీలర్లు ,రెవెన్యూ సిబ్బంది, అనంతరాజు కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలోఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు,గిరధావర్లు సోయం రఘు ,జయకృష్ణ,



మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, కూరపాటి రంగ రాజు, అంబటి వెంకటేశ్వరరావు,మడుపల్లి గోపాల్ రావు, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య ,కిలారి మనోహర్, కూరపాటి కిషోర్, పెంటాల పుల్లయ్య,తేలు కుంట్ల శ్రీనివాస రావు, కూరపాటి కిషోర్, మంతెన రమేష్, కన్నెబోయిన సీతా రామయ్య, ఓర్సు వీరభద్రం, పావులూరు మల్లికార్జునరావు ఏపూరి రవీంద్రబాబు ,దోసరి గోపి, రాచబంటి రాము, కొండపల్లి గోవిందరావు, కన్నబోయిన గోపి,మునుకుంట్ల సుబ్బా రావు, ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి సతీష్, మద్దినేని వెంక టేశ్వరరావు,నారగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్వేషపూరిత పోస్టులకు తప్పవు కఠిన చర్యలు

### పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యానాలు, పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సోమ వారం ప్రకటనలో తెలిపారు. కుల,మత, ప్రాంతీయ విద్వేషాలు రగిలించేలా ఉండే పోస్టులు, వీడియోలు, ఫోటోలు, దుష్ప్రచారాలు షేర్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపులు వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధంగా పెట్టే పోస్టులపై కేసులు నమోదు స్పష్టం చేశారు. ధృవీకరణ లేకుండా వీడియోలు, ఫోటోలు ఫార్వర్డ్ చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి అక్రమ కంటెంట్ కోసం ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో ఇటువంటి కంటెంట్ షేర్ అయితే, గ్రూప్ అడ్మిన్లపై సైతం బాధ్యత వుంటుందన్నారు. సామాజిక మాధ్యమాలు మంచికే ఉపయోగించాలని, శాంతి, భద్రతలకు భంగం కలిగించేలా వాడితే చట్టం గట్టిగా స్పందిస్తుందని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులకు మొఖా పంచనామా..

### తహసీల్దార్ రేణుక చౌహాన్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు, నాగ్లూర్ గ్రామాలలో సోమవారం రోజు గత నెలలో భూభారతి రెవిన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకున్న విచారణలో భాగంగా రైతులకు ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి పంచనామా నిర్వహించినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పలు రకాల డి ఎస్ పెండింగ్, మిస్సింగ్ సర్వే నంబర్, పి ఓ టి, ఫ్రెష్ అసైన్మెంట్ సక్సెషన్ మొత్తం పరిశీలించి మొఖా పంచనామా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న రైతులు అందులో సమస్య ఉంటే ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి పంచనామా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్, ఫారెస్ట్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## భార్య మరణం తాళలేక భర్త ఆత్మహత్య.. వర్ని మండలంలో విషాదం..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం వడ్డేపల్లిలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. అంబం గ్రామానికి చెందిన యువకుడు ఎరుకల పోశెట్టి (25) తన భార్య అనిత (వయస్సు 23) మరణాన్ని తట్టుకోలేక మనస్తాపానికి లోనయ్యాడు.అనిత అనారోగ్యంతో 20 రోజుల క్రితం మృతి చెందడంతో అప్పటి నుండి తీవ్ర దిగులులో ఉన్న పోశెట్టి, వడ్డేపల్లిలో తన నివాస సమీపంలోని మామిడి చెట్టుకి నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటనపై బాధితుడి అన్న ఎరుకల మహేష్ ఇచ్చిన ఫిర్యాదుతో, వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ సంఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది.కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## డాక్టర్ కాసర్ల నరేష్ రావు కృషి అపూర్వం

### ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక వేత్త రాజ్కుమార్ సుబేదార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇటీవల జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా వరల్డ్ చారిటీ వెల్ఫేర్ సంస్థ వారిచే గౌరవింపబడిన డాక్టర్ కాసర్ల గొప్ప కృషీవలుడని ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక వేత్త రాజ్కుమార్ సుబేదార్ అన్నారు. సోమవారం వారం తెలుగు వెలుగు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన సంస్థ కార్యాలయంలో డాక్టర్ కాసర్ల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్కుమార్ సుబేదార్ విచ్చేసి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా వేలాది విద్యార్థులను తెలుగు భాష వైపు మళ్లించడంలో కాసర్ల కృత కృత్యు లయ్యారు. రేపటి తరాన్ని కవులుగా, రచయితలుగా, సృజనకారులుగా కాసర్ల తీర్చిదిద్దిన ఇలాంటి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం మన నిజామాబాద్ జిల్లాకే గర్వ కారణమని అన్నారు. ఈ సన్మాన సభలో సుప్రసిద్ధ కవులు డాక్టర్ గణపతి అశోక శర్మ, తల్లావజల మహేశ్ బాబు, వి.పి. చందన్ రావు, సూర్యప్రకాశరావు, డాక్టర్ గంట్యాల ప్రసాద్, జనగామ చంద్రశేఖర్ శర్మ, కందకుర్తి ఆనంద్, చింతల శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-07-2025


# యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన..

**మృతులకు రూ.కోటి పరిహారం, ఉద్యోగం కల్పించాలి**

**ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి..**

**తూతు మంత్రంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు.**

**గాయపడ్డ వారికి రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలి....**

**ఎఅధికారులతో కలిసి ఘటన స్థలాన్ని**

**పరిశీలించిన బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

యాజమాన్యం నిర్లక్ష్యం, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల తూతూ మంత్రంగా చేపట్టే తనిఖీల మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన చోటు చేసుకుందని. పేలుడులో మంణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గాయ పడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు 50 లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి డిమాండ్ చేశారు. పటాన్ చెరువు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక



వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు విషయం తెలిసిన వెంటనే బి ఆర్ఎస్ కె వి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి ని పరిశీలించారు.

# ఉచిత ఇసుక రీచ్‌లను ప్రారంభించిన తహసిల్దార్

**లబ్ధిదారులు ఉచిత ఇసుకను వినియోగించుకోవాలి**

**తహసిల్దార్ ఆర్ రమాదేవి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక పంపిణీ చేయనున్నట్లు తాహాసిల్దార్ మద్దెల రమాదేవి తెలిపారు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి,రాయన్నపేట,కలకోట ఇసుకరీచులను స్థానిక స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లను తహశీల్దారు సోమవారం ప్రారంభించారు, తాహాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం నుంచి లబ్ధిదారులకు కూపన్ జారీచేస్తారని, ఆ కూపన్ 3రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు,జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు.ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్య వేక్షిస్తారని,లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతిలేదని





అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని,ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని తహసీల్దార్ తెలిపారు.ఈ సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఏపిఎం కట్టా సురేంద్రబాబు,సీసీలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, ఝూన్సీ వివో ఏలు రాణి, నందిని,కరుణ,వివో సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త హెచ్ఐవి బాధితులు 14,084 మందికి పింఛన్ మంజూరు

హెచ్ఐవి బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మానవీయ కోణంలో స్పందించింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం నాడు 14,084 మంది కొత్త హెచ్ఐవి బాధితులకు చేయూత పెన్షన్లు మంజూరు చేస్తూ సంబంధిత ఫైల్‌పై సంతకం చేశారు. ఈ పింఛన్లు జూలై నుంచి లబ్ధిదారులు అందుకోనున్నారు. ఈ మేరకు మంత్రి సీతక్క కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. హెచ్ఐవి బాధితులు పూర్తి స్థాయిలో పని చేయలేని స్థితిలో ఉండటంతో పాటు, వారిపై నెలనెలా అధిక వైద్య ఖర్చులు కూడా పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి పేర్కొన్నారు. పేదరికంతో బాధపడుతున్న హెచ్ఐవి బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరిచేందుకు చేయూత పథకం కింద ఈ సాయం అందించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 34,421 మందికి నెలకు రూ.2016 చొప్పున పింఛన్ అందుతోందని, ఇందుకోసం నెలవారీగా రూ.6.93 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వివరించారు. 2022 ఆగస్టు తరువాత హెచ్ఐవి కేటగిరీలో కొత్తగా పెన్షన్లు మంజూరవ్వలేదని స్పష్టం చేశారు. అయితే తాజాగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా నమోదైన 14,084 మందికి అర్హతలు నిర్ధారించిన అనంతరం సెర్ప్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యాయని వివరించారు.

**జిల్లాల వారీగా అర్హుల సంఖ్య ఇలా**

హైదరాబాద్‌లో 3,019, నల్గొండ- జిల్లాలో 1,388, ఖమ్మం - 954, సూర్యాపేట - 931, కరీంనగర్ - 833, ఆదిలాబాద్ -482, భద్రాద్రి కొత్తగూడేం- 556, హన్మకొండ -825, జగిత్యాల- 306, జనగాం- 228, కామారెడ్డి -702, మహబూబ్ నగర్- 452, నిజామాబాద్- 528, పెద్ద పల్లి -567, సంగారెడ్డి -1242, సిద్దిపేట -527, వికారాబాద్- 544 మంది లబ్ధిదారులు ఉనారని పేర్కొన్నారు. అయితే జయశంకర్ భూపాలపల్లి, గద్వాల్, మంచిర్యాల, మెదక్, ములుగు, నాగర్కర్నూల్, నారాయణపేట, నిర్మల్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో కొత్తగా ఒక్కరు కూడా నమోదు కాలేదని తెలిపారు. ఈ నూతన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా వ్యయం రూ.28.40 కోట్లు కాగా, కావాల్సిన నిధులు ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నాయని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. కాగా ఇప్పటికే 4,020 మంది డయాలసిస్ పేషెంట్లకు ఈ మధ్యే పించన్ మంజూరు చేయగా తాజాగా హెచ్ఐవి బాధితులకు పింఛన్ మంజూరు చేయడంతో ఈ వర్గాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాయి.

# నగదు లావాదేవీలే ముద్దు.. ఆన్ లైన్ చెల్లింపులు వద్దు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్





ఆర్థిక లావాదేవీలు అన్ని ఆన్లైన్ లోనే జరగాలని కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలకు విరుద్ధంగా బోధన్ లోని కొందరు వ్యాపారులు నగదు లావాదేవిలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు.ఆసుపత్రులు, సిమెంట్,స్టిల్,బంగారం వ్యాపారులు తక్కువ మొత్తంలో మాత్రమే ఆన్ లైన్ చెల్లింపులకు అవకాశం కలిపిస్తూన్నారు. కొనుగోళ్ల కు నగదు మాత్రమే చెల్లించాలని వ్యాపారాలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని బంగారు వ్యాపారులు కొందరు పూర్తి స్థాయిలో నగదు చెల్లిస్తేనే కొనుగోలుకు అవకాశం కలిపిస్తున్నారు.ఆన్ లైన్ లో డబ్బులు చెల్లిస్తే పూర్తి స్థాయిలో జిఎస్టీ, ఆదాయపన్ను పై ట్యాక్స్ ఇతర ట్యాక్షులను వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించవలసి వస్తుంది. నగదు వ్యాపారాలు జరిపితే కొంత మేర ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్స్ లు తగ్గించుకోవచ్చు.జీరో బిల్లులపై బంగారం,వెండి వస్తువులను విక్రయించుకునే అవకాశం ఉండటంతో ఆన్ లైన్ పేమెంట్ లకు ముందుకు రావడం లేదు.

# అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు

**శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నమ్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.40.50 లక్షలలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు,సైన్స్ ల్యాబ్ ను రుద్రూర్ మండల కేంద్రంలో రూ.48 లక్షలతో నూతనంగా నిర్మించిన రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ , రుద్రూర్ సొసైటీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నసురుల్లాబాద్రుద్రూర్ మండలాల నాయకులు, అధికారులు, నమ్లి పాఠశాల సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు. తదితరులు, పాల్గొన్నారు.



# టీఈఎంఏ జిల్లా కమిటీ ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ







టీయుడబ్ల్యూజె - ఐజెయు అనుబంధ సంఘం తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (టీఈఎంఏ) పూర్తి స్థాయి నిజామాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని టీయుడ బ్ల్యూజె - ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు. టీఈఎంఏ జిల్లా అధ్యక్షులుగా ఎస్. రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా సాయిరామ్ (బాల్కొండ), అఖిల్ అహమ్మద్, ధశరత్.ఆర్గనైజింగ్ సెక్రటరీగా నవీన్ (అమ్మ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా ఎస్. ధనుంజయ్ (సివిఆర్), సహాయ కార్యదర్శిలుగా అరుణ్ (నిజామాబాద్ రూరల్), చిరంజీవి (ఆర్మూర్), సురేశ్ మహా (బోధన్), కోశాధికారిగా పిఅనిల్ (ఏబీఎన్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్యామ్ భీమగల్, శేఖర్ బాల్కొండ, అశోక్, శ్రీనివాస్ ఆర్మూర్, జగన్ బోధన్, వెంకటేష్ నందిపేట్, ప్రమోద్ లోకల్ టీవీ లను ఎంపిక చేశారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని టీయుడబ్ల్యూజె - ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై కమిటీ స్పందించి కార్యాచరణ నిర్వహించాలని ఆయన కోరారు.

# బర్త్ డే పార్టీకి పిలిచి చంపేశారు

హైదరాబాద్: బర్త్ డే పార్టీ ఇస్తామని ఓ రౌడీ షీటర్‌ను అతని సహచరులే హత్య చేశారు. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్లాపూర్‌లో సయ్యద్ షాహీద్(23) అనే రౌడీషీటర్ తను భార్య షమీం బేగం, ఇద్దరు కూతుళ్లతో కలిసి నివసిస్తున్నాడు. షాహీద్‌కు పవన్, మున్నా, సమీర్ అనే సహచరులు ఉన్నారు. పవన్ జన్మదిన వేడులక సందర్భంగా షాహీద్‌ను పిలిచారు. కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ సమీపంలో పెట్రోల్ బంకు వెనక ఖాళీ స్థలంలో ఐదుగురు కలిసి పవన్‌తో పుట్టిన రోజులు వేడుకలు జరుపుకున్నారు. ఐదుగురు మద్యం తాగిని తరువాత గొడవ జరిగింది. దీంతో నలుగురు కలిసి బీరు సీసాలతో షాహీద్ గొంతులో పొడిచి హత్య చేశారు. షాహీద్ తండ్రి వాహేద్ గ్యాంగ్ స్టర్ ఉండేవాడు. 2016లో వాహేద్ కూడా అనుచరుల చేతిలో చనిపోయాడు.

# ఉద్యోగం ఇక్కడే పదవి విరమణ ఇక్కడే

**42 సంవత్సరాలుగా ట్రాన్స్ఫర్, స్థానచలనం జరగని ఉద్యోగి**

**సహకార బ్యాంక్ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు పదవి విరమణ**

**సన్మానం చేసిన టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ తుంగతుర్తి**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సోమవారం నాడు తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో రైతు సేవ సహకార సంఘం సీఈవో వందనపు వెంకటేశ్వర్లు 42 సంవత్సరాలుగా నీతి నిజాయితీ రైతులతో కలిసిపోయి అనేక పదవులు చేపట్టి ఈరోజు వారు పదవి విరమణ సందర్భంగా వారిని తుంగతుర్తి మండల టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం విలేకరులు పూలదండలు శాలువలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న, ఓరిగంటి సుభాష్,వెలుగు సైదులు, అక్కినపల్లి రాములు, క్రాంతి, బండి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# నాగారం నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన డి నాగేశ్వరావు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




సూర్యాపేట జిల్లా నాగారం మండలం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన డి నాగేశ్వరావు. గతంలో నాగారం సిఐగా విధులు నిర్వహించిన రఘువీర్‌రెడ్డి హైదరాబాద్ ఐజి కార్యాలయంకు బదిలీ చేశారు. గతంలో ఐజి కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై నాగారం సిఐ గా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, గంజాయి నివారణ, అక్రమ ఇసుక రవాణా, వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన సిఐ కి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిఆర్ఎస్ అధికార ప్రతినిధి తునికి సాయిలు భార్య మరణం

**పార్థివ దేహానికి పూలమాల అర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ తునికి సాయిలు గౌడ్ గారి సతీమణి లక్ష్మమ్మ గారు నిన్న సాయంత్రం మరణించడంతో ఈరోజు వారి స్వగ్రామం వెంపటి గ్రామానికి వెళ్ళి తునికి లక్ష్మమ్మ గారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డా.గాదరి కిశోర్ కుమార్ గారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా నాయకులు శోభన్ బాబు, తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాడికొండ సీతయ్య, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఆకారం భాస్కర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పదవి విరమణ సన్మాన సభ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ చేస్తున్న మండల అభివృద్ధి అధికారి రామారావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం హాజరయ్యారు జిల్లా పంచాయతీరాజ్ అధికారి హరి ప్రసాద్ మండల పరిషత్ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ మరియు వివిధ మండలాల ఎంపీడీవోలు గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు ఈ సన్మాన సభలో పాల్గొన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు వల్లూరి కృష్ణారెడ్డి కార్యాలయ ఉద్యోగస్తులు ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-07-2025
8

## ఆదేశాలు అమలు చేయకుంటే సీఎస్ కోర్టుకు రావాలి

హైదరాబాద్ : తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం 1999 కింద కొత్త నిబంధనలను ఎందుకు రూపొందించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. జులై 16లోగా రూపొందించాలని ఆదేశించింది. లేనిపక్షంలో ఆ రోజు జరిగే విచారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) హాజరుకావాలని సోమవారం జస్టిస్ సామ్‌కోషి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు డివిజన్ బెంచ్ ఆదేశించింది. గత ఏప్రిల్ 21 విచారణ సమయంలో నిబంధనలు రూపొందించాలని ఆదేశించినా ప్రభుత్వం చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ నాలుగు వారాల గడువు కోరడాన్ని తప్పుపట్టింది. తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం 1999 కింద కొత్త నిబంధనలను రూపొందించలేదంటూ హైదరాబాద్ నాచారానికి చెందిన పి గోవింద్ ఇతరుల పిటిషన్‌పై విచారణను డివిజన్ బెంచ్ వాయిదా వేసింది.

### మోడల్ స్కూళ్ల మెమోలపై స్టే

మోడల్ స్కూళ్లలో పనిచేసే పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) ఉద్యోగులకు రాష్ట్రపతి ఉత్తర్వులు–2018 అమలు చేసేందుకు వీలుగా విద్యాశాఖ ఇచ్చిన మెమోల అమలు నిలిపేస్తూ హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేసింది. తెలంగాణ మోడల్ స్కూల్స్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీలోని పోస్టులను కొత్త జోనల్ క్యాడర్లుగా విభజించి, రాష్ట్రపతి ఉత్తర్వుల నిబంధనల ప్రకారం ఉద్యోగులను కేటాయిస్తూ రాష్ట్ర విద్యా శాఖ, పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం రెండు మెమోలను జారీ చేశాయి. వాటిని నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పెంచికల్‌పాడు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు సైదులు ఇతరులు సవాల్ చేసిన పిటిషన్లను డివిజన్ బెంచ్ సోమవారం విచారించింది. రెండు మెమోలపై స్టే ఇచ్చింది. విచారణను వాయిదా వేసింది.

### అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారం జీహెచ్‌ఎంసీ చర్యలు తీసుకోవాలి

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్న పిటిషనర్ వినతిపత్రంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీని హైకోర్టు ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తాలూకా ఖానామెట్‌లోని తమ భూమిలో రాయపాటి ప్రతిభ ఇతరులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే వినతిపత్రంపై జీహెచ్‌ఎంసీ చర్యలు తీసుకోవడం లేదంటూ సయ్యద్ రహీమున్నిసా ఇతరులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయసేన్‌రెడ్డి సోమవారం విచారించారు. నోటీసులు ఇచ్చి కూల్చివేత చర్యలు తీసుకోరనీ, చర్యలు లేకపోవడంపై ప్రశ్నిస్తే తమ బాధ్యత కాదంటూ ఎవరికివారే తప్పించుకుంటున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నగర విధ్వంసానికి బాధ్యులైన వాళ్ల చిత్రాలను ట్యాంక్‌బండ్‌పై అందరికీ కనబడేలా పెట్టాలని వ్యాఖ్యానించింది.
వాళ్లకు తరగతులు నిర్వహించాలి : జీహెచ్‌ఎంసీ వేసే పన్ను రూ.28 లక్షలైతే వడ్డీతో కలిపి ఆ మొత్తం రూ.71 లక్షలకు పెరిగేందుకు కారణమైన పిటిషనర్ మూడు రోజుల్లో రూ.ఐదు లక్షలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా పన్నుపై వడ్డీ లెక్కించే విధానం ఏమిటో చెప్పాలని జీహెచ్‌ఎంసీని ఆదేశించింది. అధికారులు, పిటిషనర్‌కు అంతర్జాతీయ ఎకనామిక్స్ వర్సిటీలో తరగతులు నిర్వహించాలని వ్యాఖ్యానించింది. విచారణ ఈనెల 16కు వాయిదా వేస్తూ జస్టిస్ విజయసేన్‌రెడ్డి సోమవారం ఆదేశాలిచ్చారు. సోమాజిగూడలోని వాణిజ్య భవనంలో ఈ ఫ్లాట్ ఉంటే దాని విస్తీర్ణం ఎక్కువగా చూపించి పన్ను వేస్తున్నారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదించారు.

# సర్వోత్కృష్టమైన ఆత్మ తత్వజ్ఞానం జ్ఞానవిజ్ఞాన యోగం

**ఆత్మ దర్శనం పొందిన ముగ్గురు మహనీయులు**

**భవాని మాత శివాని మాతలకు**

**తత్వ దర్శిని బిరుదుల ప్రధానం**

**రామేశ్వరంలోని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తత్వ జ్ఞానం అంటే సత్యాన్ని తెలుసుకోవాలని ఆసక్తి కలిగి ఉండటం.దాని గురించి అధ్యయనం చేయడం మరియు దానిని అర్థం చేసుకోవడం ఇది జీవితం, ఉనికి, ధ్యానం, విలువలు, కారణం మనస్సు మరియు భాష వంటి సాధారణ ప్రాథమిక ప్రశ్నలకు క్రమబద్ధమైన తత్వజ్ఞానం అని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి సోమవారం తన ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమాలలో వెల్లడించారు. బిరుదులను పొందిన వారు ఇలా వారి అనుభూతిని అభిమానిస్తూ,మనసు, అంతర్ముఖమై భాగ్యస్పృహ కోల్పోయాను, దివ్యమైన ఆనంద స్థితి అది ఎలా ఉంటుందో వర్ణించలేను. 50 నిమిషాలు పరమానందంలో మునిగిపోయాను అంతర్యామి అంటే ఏమిటో అర్థమైంది విషయానందానికి బ్రహ్మానందానికి మధ్య తేడా ఏమిటో అర్థమైందని వారి ఆత్మ అనుభూతిని రామేశ్వరంలోని సిద్ధగురు కుమార్తెలైన భవాని మాత శివాని మాతలు భక్తుల ముందు అభివర్ణించారు.రామేశ్వరంలో సిద్ధగురు కుమార్తెలైన భవాని మాత శివాని మాతలకు తత్వ దర్శిని బిరుదులను అట్టహాసంగా నిర్వహించిన కార్యక్రమంలో విశేష భక్తజన సందోహాల మధ్య ఘనంగా సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి చేతుల మీదుగా వారికి అందజేశారు. స్వర్గంలో ఉండే నిరాకర భగవంతుడిని దర్శించు కున్నామని, వారికి ఈ బిరుదులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కలలో, ధ్యానంలో దేవతల దర్శనాలను పొందడం వేరన్నారు. మనసును, చిత్తాన్ని, అహంకారాన్ని, అధిగమించడం, అహం, బ్రహ్మాసి అనే అనుభూతిని పొందడం వేరు అని వివరించారు. ఇది కోటి మందిలో ఎవరో ఒకరికి దక్కే నిర్భలమైన ఆత్మసాక్షాత్కరమని రమణానంద మహర్షి భక్తులతో వివరించారు. 11 రోజులు తపోదీక్షకు శాఖ వారు సంపాదించిన తపోశక్తిని లోక కళ్యాణం కోసం తన కుమార్తెలకు ధారపోసానని మహర్షి సగర్వంగా వివరించారు. శివుని ఆజ్ఞ వచ్చిన అనంతరం వాళ్లకు పవిత్రమైన మనసు సంస్కారం కలిగిన శిష్యులకు కూడా ఆత్మ దర్శనం కలిగిస్తావని మహర్షి వెల్లడించారు. బిరుదులను పొందిన తత్వ దర్శిని ఇలా అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆధ్యాత్మిక జీవితంలో ఉన్న తను పీఠాధిపతులు సన్యాసులు ఆత్మ దర్శనం వారి ప్రేరణతో పొందాలని తెలిపారు. 20 సంవత్సరాలకే నాకు ఆత్మ దర్శనం కలవడం కేవలం సిద్ధగురు యొక్క శక్తిపాత సిద్ధి వాల్లనే సాధ్యమైందని వివరించారు. తత్వ దర్శిని, భవానీలు మాట్లాడుతూ తన తండ్రి యావదాస్తిని పిల్లలకు పంచినట్లు నాకు మా నాన్నగారు వారి ఆధ్యాత్మిక ఆస్తిని నాకు పంచారని సగర్వంగా భక్తులతో వివరించారు. మా నాన్న ఎంతో కృషితో దైవదర్శనంతో నిర్మించిన రమేశ్వరంలోని మహాపీఠం నిర్వహణలో తన మునకలైన నాకు ఆత్మ దర్శనం కలుగుతుందని ఊహించలేదన్నారు. బ్రహ్మానందానికి మధ్య తేడా ఏమిటో అర్థమైందనన్నారు. ఆత్మసాక్షాత్కారం అనుభూతిని భక్తులతో పంచుకుంటున్నార న్నారు. సిద్ధగురు శక్తిపాతం



చేయగానే కొండలీలలో కదలికలు కలిగాయని, కాసేపటి అనంతరం మనసు నిశ్చలమైన కాంతిని చూసిందని, ఆ కాంతిని చూస్తున్న కొద్ది నేను ఆ కాంతిగా ప్రకాశించానని తాను పొందిన అనుభూతిని భక్తులతో పాలుపంచుకున్నారు. నిరాకర పరం జ్యోతిని దర్శించు కోగలిగినానని, కేవలం నాన్నగారి కృప వల్లనే నా జన్మ ధన్యమైందని తెలిపారు.

# బహిరంగసభను విజయవంతం చేయండి

- జూలై 4న ఎల్బీస్టేడియంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలి రావాలి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు పిలుపు
- జై బాపు, బై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమావేశం...
- ఎస్సీ నియోజకవర్గంలో దొర పెత్తనం ఏంటి...?
- పాలకుర్తి ప్రజలు తరిమేస్తే వర్ధన్నపేటలో తిరుగుతున్నావ్... ఇంతకి నీ పోటీ ఎక్కడ...?
- మాజీ మంత్రి ఎర్రబెల్లి పై ధ్వజమెత్తిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట,జూన్30,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట టౌన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించి జూలై 4న ఎల్బీ స్టేడియంలో 15 వేల మందితో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన గ్రామస్థాయి నాయకుల చేత నిర్వహించే బహిరంగసభ కు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి 500 మందికి తగ్గకుండా బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వర్ధనపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దగాకోరు, కోవర్టు రాజకీయాలకు ఎర్రబెల్లి దయాకర్ రావు బ్రాండ్ అంబాసిడర్ అని వారు అభివర్ణించారు. మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల జోలికి వస్తే ఖబడ్దార్! అంటూ ఎర్రబెల్లికి హెచ్చరిక జారీ చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలు అవాస్తవం అని, అతని చరిత్ర అందరికీ తెలుసని నాయకులు అన్నారు. రేషన్ బియ్యం అమ్ముకొని దందాలు చేసిన ఎర్రబెల్లి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎర్రబెల్లి త్వరలో జైలుకు వెళ్తాడని వారు జోస్యం చెప్పారు. అనుచిత, అవాస్తవ వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ ఎర్రబెల్లి! చూస్తూ ఊరుకోం! అని హెచ్చరించారు. అడుగడుగునా ఊర్లలో అడ్డుకుంటామని, పర్వతగిరి నుంచి తరిమేస్తామని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు....ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాందిశీకుల భూముల్లో కట్టడాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాందిశీకుల భూమిపై ఒక ప్రైవేటు సంస్థతో పాటు మరికొందరు అధికారులు కన్నేశారు. ఈ నేపథ్యంలోనే సుమారుగా రూ. 4వేల కోట్ల పైచిలుకు విలువచేసే ప్రభుత్వ భూమికి తప్పుడు పత్రాలను సృ ష్టించి అక్కడ హైరైజ్ బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారు. ఈనిర్మాణాలకు సంబంధించిన అనుమతులను 2021లో అప్పటి హెచ్‌ఎండిఏ కమిషనర్ అరవింద్‌కుమార్, అప్పటి డైరెక్టర్ శివ బాలకృష్ణలు ఇవ్వడంతో దీనిపై లోకాయుక్తలో ఓ హైకోర్టు న్యాయవాది ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త అధికారులపై కేసు నమోదు చేసినట్టుగా తెలిసింది. ఈ ఫిర్యాదుపై లోకాయుక్త రెండు, మూడు రోజుల్లో విచారణ చేపట్టనున్నట్టుగా సమాచారం. ఇక, దీనికి సం బంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే%ా%. పుప్పాలగూడ పరిధిలోని (పాత రాజేంద్రనగర్, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లాలోని) 277, 278, 280, 281 సర్వే నెంబర్‌లలో సుమారు గా 40 ఎకరాల పైచిలుకు కాందిశీకుల భూమి ఉంది. ఈ భూములకు సంబంధించి ఎలాంటి క్రయ, విక్రయాలు చేపట్టరాదని ప్రభుత్వం 2005తో పాటు 2021లో ఓ సర్కులర్‌ను సై తం జారీ చేసింది. అయితే, 1964 సంవత్సరం లో జీవిత్‌రామ్ అనే వ్యక్తి అప్పటి ప్రభుత్వం నుంచి ఈ నాలుగు 277, 278, 280, 281 స ర్వే నెంబర్‌లలో ఉన్న కాందిశీకుల భూమిని కొ నుగోలు చేశారని, ఆయన నుంచి 2006లో ఒక సొసైటీ కొనుగోలు చేసిందని, ఆ సొసైటీ నుంచి వేరే వ్యక్తులు 278 సర్వే నెంబర్‌లోని 11ఎకరాల భూమి నుంచి 6 ఎకరాలను కొనుగోలు చేశామని తప్పుడు పత్రాలను సృష్టించారని, ఈ నేపథ్యంలోనే వారు డిఎస్ఆర్ఎస్ఎస్ఐ అనే సంస్థతో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నారని లోకాయుక్తలో చేసిన ఫిర్యాదులో హైకోర్టు న్యాయవాది పేర్కొన్నారు. 2022లో హెచ్‌ఎండిఏకు డిఎస్ఆర్ఎస్ఎస్ఐ సంస్థ మార్టిగేజ్
ఈ అగ్రిమెంట్ ప్రకారం డిఎస్ఆర్ఎస్ఎస్ఐ అనే సంస్థ ఈ సర్వేనెంబర్‌లో బహుళ అంతస్థుల భవనాన్ని కట్టడానికి 2021లో హెచ్‌ఎండిఏకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ నేపథ్యంలోనే అప్పటి హెచ్‌ఎండిఏ కమిషనర్ అరవింద్‌కుమార్, డైరెక్టర్ శివ బాలకృష్ణలు పూర్తిగా డాక్యుమెంట్‌లను పరీక్షించకుండానే వాటికి అనుమతులు ఇచ్చారని, అసలు ప్రభుత్వ భూమిని ప్రభుత్వం 2021లో సర్క్యులర్ జారీ చేసినా ఎలా అనుమతులు ఇచ్చారన్న దానిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతోపాటు 2022లో హెచ్‌ఎండిఏకు డిఎస్ఆర్ఎస్ఎస్ఐ అనే సంస్థ మార్టిగేజ్ సైతం చేయడం విశేషం. అయితే, హెచ్‌ఎండిఏ ఇచ్చిన అనుమతి నేపథ్యంలో 278 సర్వేనెంబర్‌లోని 6 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే డిఎస్ఆర్ఎస్ఎస్ఐ సంస్థ నిర్మాణాలను ప్రారంభించడంతో పాటు మిగతా సర్వే నెంబర్‌లోని 277, 280, 281లలో ఉన్న మిగతా 30 ఎకరాల పైచిలుకు భూమిలో సైతం ఈ సంస్థ నిర్మాణాలు చేపట్టిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### 46 అంతస్థులు.2 బ్లాకుల నిర్మాణం

ప్రస్తుతం డిఎస్ఆర్ఎస్ఎస్ఐ అనే సంస్థ ఒక బ్లాక్‌లో 46 అంతస్థులు, మరో బ్లాక్‌లో 39 అంతస్థుల్లో నిర్మాణం చేపట్టింది. అందులో 2 టవర్‌లు (ఏ,బిల బ్లాక్‌ల పేరుతో) ఒక క్లబ్‌హౌజ్, 9 అప్పర్ ఫ్లోర్‌లు, 4 స్టిల్ట్ నిర్మాణాలు, 2 సెల్లార్‌లను నిర్మిస్తోంది. అయితే, ఈ కాందిశీకుల భూమి అన్యాక్రాంతంపై హెచ్‌ఎండిఏను వివరాలు కోరగా ఈ నిర్మాణదారుడు సాంక్షన్ ప్లాన్ సబ్‌మిట్ చేయలేదని పేర్కొనడం విశేషం. ఇప్పటికే డిఎస్ఆర్ఎస్ఎస్ఐ సంస్థ ఈ నిర్మాణం కోసం సుమారుగా రూ.150 కోట్ల రుణాన్ని బ్యాంకుల నుంచి తీసుకున్నట్టుగా తెలిసింది. అయితే ఈ సంస్థ నిర్మాణం కోసం హెచ్‌ఎండిఏకు సుమారుగా రూ.2 కోట్ల 72 లక్షల 28 వేల 810లను డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో చెల్లించగా, మిగతా ఫీజుల రూపంలో రూ.32 లక్షల 37వేల 304 రూపాయలను చెల్లించింది. అయితే, ఈ నాలుగు సర్వేనెంబర్‌లలో కలిపి 40 ఎకరాల పైచిలుకు భూమి ఉండగా మార్కెట్‌లో దాని ధర సుమారుగా రూ.4వేల కోట్ల పైచిలుకు ఉంటుందని తెలిసింది.
నిర్మాణాలను వెంటనే ఆపాలి, అధికారులను అరెస్టు చేయాలి హైకోర్టు న్యాయవాది, రామారావు ఇమ్మాన్యూయేల్, లోకయుక్త నాలుగు సర్వేనెంబర్‌లలో (277, 278, 280, 281) జరిగే నిర్మాణంలో భారీగా అవినీతి జరిగింది. అసలు ఇది ప్రభుత్వ భూమి, 2005తో పాటు 2021లో ఇది కాందిశీలకు భూమి అని ఇందులో ఎలాంటి క్రయ, విక్రయాలు జరపరాదని ప్రభుత్వం ఓ సర్కులర్‌ను సైతం జారీ చేసింది. ఈ సర్వేనెంబర్‌లలో ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు ఎందుకు అనుమతి ఇచ్చారో తేలాలి. డిఎస్ఆర్ఎస్ఎస్ఐ సంస్థతో ఒప్పందం చేసుకున్న వారు డిఎస్ఆర్ఎస్ఎస్ఐ యాజమాన్యాన్ని, ఈ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన సంబంధిత అధికారులను వెంటనే అరెస్టు చేయడంతో ఈ నిర్మాణాలను ఆపాలి.

## రాంచందర్‌రావుకు పట్టం!

మొదటి పేజీ తరువాయి)..

మొదటి నుంచి బలంగా వినిపించిన ఎంపిలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ చివరికి అధిష్టానం నిర్ణయంతో అధ్యక్ష రేసు నుంచి వైదొలిగారు. పార్టీ కేంద్ర నాయకత్వంతో రామచందర్ రావు వైపు మొగ్గు చూపడంతో ఇంకెవరు అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయలేదు. అధిష్టానం ఆదేశాల మేరకు ఇతర నేతలు ఎవరు నామినేషన్ వేయకుండా పార్టీ జాగ్రత్త పడ్డంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు దోహదపడింది. అంతకు ముందు రామచంద్రరావు నామినేషన్ దాఖలు చేసేందుకు కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఆ కోలాహలం మధ్య అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.

### ప్రజలు బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు

గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయి బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని రాంచందర్ రావు చెప్పారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. నేతలందరితో కలిసి పనిచేస్తానని, రాష్ట్ర బిజెపిలో ఎటువంటి గ్రూప్‌లు లేవని, అంతర్గతంగా ఎలాంటి వివాదాలు లేవని రామచంద్రరావు స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లే ముందుకు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ 40 ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్నానని తెలిపారు. తనకు అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం తనకు చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్న ఆయన పార్టీ అంచనాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు. తన ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగబోతున్నాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు అందరితో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని చెప్పారు.

## భారీ విషాదం..

మొదటి పేజీ తరువాయి)..

మృతుల్లో రాజనాల్ గజన్‌మోహన్, నాగజిత్, శశిభూషన్‌ను గుర్తించారు. మరో 37 మందిని మదీనగూడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న వారిలో నగజిత్, రామ్‌సింగ్, సంజరుకుమార్, నాగర్ జిత్ తివారి (ఒడిశా), రాంరాజ్, గణేష్‌కుమార్, అభిషేక్ కుమార్, దేవ్‌చంద్, ధన్‌బీర్ కుమార్ దాస్ (బీహార్), రాజశేఖర్‌రెడ్డి (ఏపీ) వారితో పాటు ఇంకొందరున్నారు. డ్యూటీలో 110 మంది ఉండగా 40 మంది ఆచూకీ లభించకపోవడంతో శిథిలాలను తొలగిస్తున్నారు.

### శిథిలాల తొలగింపులో జాప్యం

భారీ అగ్ని ప్రమాదం సంభవించడం వల్ల మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. భారీ కెమికల్ రియాక్టర్, షెడ్ తునాతునకలై చెల్లాచెదురైంది. మంటలు, దట్టమైన రసాయన వాయువుల వల్ల మొదట్లో సహాయక చర్యలకు ఇబ్బంది కలిగింది. 30 ఫైర్ ఇంజన్లు, 30 క్రేన్స్, జేసీబీల సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నప్పటికీ అనుకున్నంత వేగంగా జరగట్లేదని కార్మికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. సహాయక చర్యల్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ పంకజ్ పారితోష్, ఇతర పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల బంధువులు ఘటనా స్థలికి చేరుకున్నారు. తమ వాళ్ల అచూకీ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రమాద సమయంలో విధుల్లో ఎవరెవరు ఉన్నారో వివరాలు చెప్పేందుకు కంపెనీ ప్రతినిధులు ఎవరూ అందుబాటులో లేరు. ఈ ప్రాంతమంతా బంధువుల రోదనలతో కన్నీటి పర్యంతమైంది. క్షతగాత్రుల వివరాలు వెల్లడించేందుకు సంగారెడ్డిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసినట్టు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వివరాల కోసం 08455-276155 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

### కాలం చెల్లిన రియాక్టర్, అన్‌స్కిల్డ్ లేబర్

సికాచి కెమికల్ పరిశ్రమలకు చెందిన రియాక్టర్ కాల పరిమితి తీరినట్టుగా చెబుతున్నారు. ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్లను కాల పరిమితి తీరగానే మార్చుకోవాలి. అయితే రియాక్టర్లను మార్చాలంటే వాటి వ్యయం కోట్లల్లో ఉండటంతో పాటు భారీ సెట్టింగ్‌ను మార్పు చేయాలి. దాంతో కంపెనీ యజమానులు తమ లాభాల కోసం పాత రియాక్టర్లే ఉపయోగిస్తున్నారు. వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నారు. వీటిపై అనుభవమున్న స్కిల్డ్ వర్కర్లతోనే పని చేయించాల్సి ఉంటుంది. సిగాచి యజమానులు మాత్రం 10 రోజుల క్రితం నియమించిన అన్‌స్కిల్డ్ కార్మికులతో పని చేయించినట్టు తెలుస్తోంది. రియాక్టర్ల వద్ద పని చేయాలంటే స్కిల్డ్ కార్మికులకు ఎక్కువ జీతభత్యాలివ్వాల్సి వస్తుందని, తక్కువ జీతంతోనే అన్‌స్కిల్డ్ వలస కార్మికుల్ని పెట్టి పని చేయిస్తున్నారు. అందుకే రియాక్టర్ పేలిందని ప్రమాదం నుంచి బయటపడిన కార్మికులు చెప్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999